# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
## జిల్లా అనుబంధం
గురువారం,ఆగస్టు, 07,2025 పేజీలు : 8


## కొత్తపల్లి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఆగస్టు 6,ప్రజా దర్బార్:తెలంగాణ రాష్ట్ర సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను లాల్ కోట ఎక్స్ రోడ్డులో గల గౌతమ్ మోడల్ హై స్కూల్ యజమాన్యం ఘనంగా నిర్వహించారు.జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఆయన జీవిత చరిత్ర ముఖ్యమైన ఘట్టాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజేందర్ రెడ్డి,ప్రిన్సిపల్ రాధిక,ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సైబర్ మోసాల నివారణ పై అవగాహన సదస్సు నిర్వహించిన సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ పోలీస్ సిబ్బంది.

## సైబర్ మోసాలు జరిగే విధానాన్ని నాటికల ద్వారా ప్రదర్శించిన డిగ్రీ కళాశాల బాలికలు.





సూర్యాపేట ఆగస్టు 6 (ప్రజాదర్బార్):ప్రతి బుధవారం నిర్వహిస్తున్న సైబర్ జాగ్రత్త అవగాహన సదస్సులో భాగంగా బుధవారం నాడు జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో గల తెలంగాణ గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల నందు సూర్యాపేట సైబర్ సెక్యూరిటీ సెల్ పోలీసు సిబ్బంది, ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ అధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. పోలీస్ కళాజాత బృందం వారు పాల్గొని సైబర్ మోసాలు జరుగు విధానాన్ని సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు వివరించారు. సైబర్ మోసాలు జరిగే విధానాన్ని మరియు పిల్లలు సెల్ఫోన్లకు బానిసలు అయ్యే విధానాన్ని నాటికల రూపంలో డిగ్రీ కళాశాల బాలికలు కళ్లకు కట్టినట్టు ప్రదర్శనలు చేసినారు. సైబర్ వారియర్స్ గా వీరికి ప్రశంసా పత్రాలను తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ద్వారా అందించడం జరిగినది. అనంతరం సూర్యాపేట జిల్లా సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సైబర్ మోసాలు నివారించడంలో విద్యార్థులు ప్రముఖ పాత్ర పోషించాలని సమాజంలో ఉన్న చుట్టుపక్కల వారిని సైబర్ మోసాల పట్ల చైతన్యవంతం చేయాలని సైబర్ మోసాలు ఏ విధంగా జరుగుతాయి, అత్యాశకు పోవడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటాము, ఆర్థిక నష్టాలు ఎలా జరుగుతాయని పెద్దలకు తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత సైబర్ వారియర్స్ గా విద్యార్థులపై ఉన్నదని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యార్థులకు ఎంతటి ఉపయోగం ఉన్నదో అంతే స్థాయిలో అనర్థాలు కూడా ఉన్నాయని సిఐ తెలిపారు. సైబర్ మోసగాళ్ల ద్వారా సమాజంలో అతిపెద్ద ఆర్థిక నష్టం జరుగుతున్నదని దీనిని రూపుమాపడంలో పౌరుల బాధ్యత ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపల్ మౌనిక, సైబర్ సెక్యూరిటీ వింగ్ సిబ్బంది కానిస్టేబుల్ సైదులు, నాగయ్య హరిబాబు పోలీస్ కళాబృందం ఇన్చార్జి యల్లయ్య, గోవయ్య, కృష్ణ, ఉపాధ్యాయినిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ల పరిధిలో బ్యాటరీ స్వాపింగ్ కేంద్రాలు -చేతులు కలిపిన భారతీయ రైల్వేలు, ఇండోఫాస్ట్ ఎనర్జీ

హైదరాబాద్, ఆగస్ట్ 06 (ప్రజా దర్బార్) : దేశంలో ప్రముఖ బ్యాటరీ స్వాపింగ్ ప్రొవైడర్ అయిన ఇండోఫాస్ట్ ఎనర్జీతో భారతీయ రైల్వేశాఖ చేతులు కలిపింది. ఇంధన దిగ్గజం అయిన ఇండియన్ ఆయిల్, సుస్థిర మొబిలిటీ సంస్థ అయిన సన్ మొబిలిటీ లతో 50-50 జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి, హైదరాబాద్, సికింద్రాబాద్ డివిజన్లలోని కీలక రైల్వేస్టేషన్ల వద్ద అత్యాధునిక బ్యాటరీ స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ భాగస్వామ్యం కింద ఇప్పటికే 25 రైల్వేస్టేషన్ల పరిధిలో మొత్తం 80 స్వాపింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. వీటిలో 56 స్వాపింగ్ స్టేషన్లు సికింద్రాబాద్ డివిజన్లోను, మరో 24 హైదరాబాద్ డివిజన్లోను ఉన్నాయి. రాబోయే మూడు నెలల్లో ఇంకో 40 స్వాపింగ్ స్టేషన్లనూ ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన స్వచ్ఛ ఇంధన మిషన్కు తోడ్పాటు అందించి, విద్యుత్ వాహనాల వాడకాన్ని మరింత ప్రోత్సహించేందుకు ఈ చొరవ ఎంతగానో ఉపయోగ పడనుంది. ఈ సందర్భంగా ఇండోఫాస్ట్ ఎనర్జీ సీఈఓ అనంత్ బద్జాత్య మాట్లాడుతూ భారతీయ రైల్వేశాఖతో భాగస్వామ్యం పొందడం గర్వకారణం అన్నారు. రాబోయే మూడేళ్లలో 40 నగరాల్లో 10వేల స్వాపింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్నది ఇండోఫాస్ట్ ఎనర్జీ లక్ష్యం అన్నారు. తద్వారా మెరుపువేగంతో 10 లక్షల మంది ఈవీ వాడకం దారులు తమ బ్యాటరీలను మార్చుకుని చక్కగా వెళ్లిపోవచ్చన్నారు. దక్షిణ మధ్య రైల్వే డివిజనల్




రైల్వే మేనేజర్(డీఆర్ఎం) ఆర్.గోపాలకృష్ణన్ మాట్లాడుతూ దక్షిణ మధ్యరైల్వేతో తొలిసారిగా ఇండోఫాస్ట్ ఎనర్జీతో కుదిరిన ఈ భాగస్వామ్యం స్వచ్ఛమైన, సమర్థమైన రవాణా వ్యవస్థను అందించడంలో గొప్ప ముందడుగని అన్నారు.

## గ్రామ గ్రామాన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలి

టేకులపల్లి, ఆగస్టు06, ప్రజాదర్బార్: గ్రామ గ్రామాన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ఆదివాసీల హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ జాతీయ కో కన్వీనర్ కల్తీ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆగస్టు 9న బోడు గ్రామంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుంజ సురేష్, రాంప్రసాద్, నాగయ్య, సంతోష్, సూరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రం, ప్రాథమిక పాఠశాల, అంగన్ వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్లు



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 6 ప్రజా దర్బార్ :ములకల పల్లి మండలం మంగపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ తో కలిసి బుధవారం విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. మంగపేట గ్రామం లోని అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా అంగన్ వాడి కేంద్రంలో పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు అం దిస్తున్న పౌష్టికాహారం తదితర సేవల గురించి అంగన్వాడీ టీచర్ను వివరాలు అడిగి తెలుసు కున్నారు.అంగన్ వాడి కేంద్రంలో ఉన్నటువంటి గుడ్లను మరియు ఇతర ఆహార పదార్థం నిల్వ లను పరిశీలించారు.సందర్భంగా కలెక్టర్ అంగ న్ వాడి టీచర్ ను సి హెచ్ ఆర్ క్రింద పిల్లలకు ఏ విధమైన పౌష్టికాహారం అందిస్తున్నారు? గర్భి ణి స్త్రీలకు ఏ విధమైన పౌష్టికాహారం అంది స్తు న్నారు అని అడిగి తెలుసుకున్నారు? గర్భిణీ లలో రక్తహీనత లేకుండా చూడాలని,వైద్య సిబ్బంది ద్వారా గర్భిణీలకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం అంగన్ వాడి కేంద్రా లలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, గర్భిణీలు,పిల్లలకు వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలన్నారు.అంగన్ వాడి కేంద్రానికి ప్రహరీ గోడ లేకపోవడం వలన కోతులు మరియు పాముల వల్ల ఇబ్బందులకు గురి అవుతున్నా మని కలెక్టర్ దృష్టికి అంగన్ వాడి సిబ్బంది తీసుకురాగా,వెంటనే స్పందించిన కలెక్టర్ మట్టి ఇటుకలతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టే విధం గా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదేశించారు.అనంతరం మంగపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించి,విద్యార్థుల పుస్తక పఠనం మరియు చేతిరాతను కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనానికి సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను కలెక్టర్ మెనూ ప్రకారం ఉన్నాయా లేదా అని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదిలలో జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖా ముఖి ముచ్చటించారు.విద్యార్థుల విద్యా సా మర్థ్యంపై పలు ప్రశ్నలు వేసి బోర్డు పై రాయించి విద్యార్థుల సామర్థ్యాన్ని మరియు వారి యొక్క చేతిరాతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులకు నోట్ పుస్తకాలు మరియు పెన్నులు బహుకరించారు.సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలోప్రభుత్వ పాఠ శాలల్లో చదివే విద్యార్థుల ఆరోగ్యం,చదు వు అత్యంత ప్రాధాన్యమైనవని అన్నారు. అదేవి ధంగా పాఠశాల వసతులు,భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావొద్దని ఆదేశించారు.రోజువారి మెనూ పక్కాగా అమ లు చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిస రాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కో వాలని, విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చేలా అవగాహన కల్పించాలన్నారు.అదేవి ధం గా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించా లని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు కింద కూర్చొని ఉండటాన్ని గమనించి పాఠశా లకు త్వరలో అవసరమైన బెంచీలు ఏర్పాటు చేస్తామన్నారు.మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల హాజరు, ఓపీ,రిజిస్ట్రేషన్ కౌంటర్,ల్యాబ్,ఇన్ పేషంట్ వార్డు,వ్యాక్సినేషన్ రూమ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు.ఔషధ నిల్వలు రిజిస్టర్ను కలెక్టర్ పరిశీలించారు.ఔట్ పేషెంట్ విభాగంలో రోగులకు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు అవసరమైన మం దులు అందుబాటులో ఉంచుకోవాలని,ఆస్పత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ గన్యా, ప్రధానోపాధ్యాయురాలు కోటమ్మ, అంగన్ వాడి టీచర్ సుజాత మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కసిరెడ్డి ద్వారానే గ్రామల అభివృద్ధి సాధ్యం



వెల్దండ: ఆగష్టు 6 (ప్రజాదర్బార్) ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ యువ నాయ కులు దుబ్బ తండ శ్రీను నాయక్ అన్నారు.బుధ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీను నాయక్ మాట్లాడా తూ. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా కల్వకుర్తి నియోజకవ ర్గాన్ని అన్ని విధాల అభి వృద్ధి చేస్తున్నారని అన్నారు.సిసి రోడ్లు,బిటి రోడ్ లు కసిరెడ్డి హయాంలోనే జరుగుతున్నాయని అన్నారు .రైతులకు సాగునీరు ఘన త ఆయనకే చెందుతుందని తెలిపారు. ఇంది రమ్మ ఇళ్లు రేషన్ కార్డులు ఉచిత బస్సు ప్రయాణం కాంగ్రెస్ పార్టీ కే సాధ్యమని, రాబోయే స్థానిక ఎన్నికలలో ఎంపిటిసి సర్పంచ్ జెడ్పిటిసి స్థానా లను కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు కోరారు.

## జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశం



నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఆగస్ట్ 6,ప్రజా దర్బార్:జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి.ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.పరిశ్రమల స్థాపనకు 23 దరఖాస్తులు రాగా వాటిలో వివిధ శాఖల నుండి అనుమతి పొందిన 16 మంజూరు కు డిఐపిసి కమిటీ లో ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం భరత్ రెడ్డి,నర్సింగ్ రావు,జి.మేఘ గాంధీ ఆర్. టి. ఓ. సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కక్ష్య సాధింపు కోసం వినాయక మండపం కూల్చాలని ఫిర్యాదు...

## - ఒక్కరి ఫిర్యాదుతో కదిలిన హైడ్రా,టౌన్ ప్లానింగ్ అధికారులు- అడ్డుకొని కొన్ని రోజులు గడువుకోరిన కాలనీవాసులు

మేడిపల్లి,ఆగస్టు06(ప్రజాదర్బార్) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో ఇంటికి వినాయక మండపం అడ్డుగా ఉందని,కాలనీవాసుల మీద కక్ష్య సాదించాలని ఇంటి యజమాని హైడ్రాలో ఫిర్యాదు చేశారు.దీంతో బుధవారం హైడ్రా అధికారులు బోడుప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు జేసిబీతో కూల్చడానికి సిద్ధమయ్యారు.కాలనీవాసులు మహిళలు అడ్డుకొని అక్కడికి చేరుకొని అడ్డుపడి కాలనీలో వినాయకుని పండగ నిర్వహించుకోవడం,మరే ఇతర కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తాం మని దీనిని కూల్చడం ఏంటని ప్రశ్నించారు.అయినా అధికారులు వినకపోవడంతో కొన్ని రోజులు గడువు కోరి రాతపూర్వకంగా కాలనీవాసుల సంతకాలతో రాసి ఇచ్చారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూవినాయక మండపాన్ని 2012లో కొంతమంది దాతల సహకారంతో నిర్మించడం జరిగిందని,ఈ మండపాన్ని కేవలం వినాయక చవితికి నవరాత్రుల కోసమే ఉపయోగిస్తామని అన్నారు.ఒక వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూల్చివేయడానికి హైడ్రాకు సంబంధించిన అధికారులు రావడం సిగ్గుచేటు అని అన్నారు. దీనిపై ఎలాంటి ఎంక్వయిరీ చేయకుండా హైడ్రా అధికారులు, మున్సిపల్ అధికారులు జెసిబీ ని తీసుకువచ్చి దేవునికి సంబంధించిన మండపాన్ని కూల్చివేయడానికి రావడం సిగ్గుచేటు అని కాలనీ వాసులు త్రీవ ఆగ్రహం చెందారు.మండపంపై ఫిర్యాదు చేసిన వ్యక్తి నిబందనలకు లోబడి ఇంటి నిర్మాణం చేపట్టలేదని ఆ ఇంటిపై హైడ్రాకు,స్థానికి మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.



## శిశువు ఆరోగ్యం కోసం తల్లిపాలు తప్పనిసరి..



పెద్ద శంకరంపేట్, ఆగస్టు 06 (ప్రజా దర్బార్)అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను పెద్ద శంకరంపేట మండలం మల్కాపూర్ గ్రామంలోని పల్లె దవఖానాలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.. ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత హాజరై వేడుకలను ప్రారంభించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు తల్లి ముర్రు పాలు పాలు తాగించాలని సూచించారు. ముర్రు పాలు శిశువులకు దివ్య ఔషధంగా పనిచేస్తాయని చెప్పారు. ఈ పాలతో పిల్లల వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని బిడ్డ పుట్టిన తర్వాత ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే అందించాలని తెలిపారు.. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కూడా అందించాలని చెప్పారు.. శిశువుకు పాలు ఇవ్వడం వల్ల తల్లికి రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉండదని అన్నారు. గర్భిణీ స్త్రీలకు పాలు గుడ్లు ఆకుకూరలు తీసుకోవడం బిడ్డ ఎదుగుదలకు మంచి తోడ్పాటునందిస్తాయని తెలిపారు .. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు మహిళలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్:పిన్నింటి

కొత్తూరు ఆగష్టు 6 (ప్రజా దర్బార్):ఉద్యమానికి ఆయువుపట్టు,గజ్జె కట్టాడు సభలో ఉన్నవాళ్లందరితో ఎగిరేలా చేసే ఘనుడు కేవలం ఒక గద్దర్ కు మాత్రమే ఉందని కొత్తూరు మాజీ ఎంపీపీ పిన్నింటి మధు సూదన్ రెడ్డి కొనియాడారు.బుధవారం 'ప్రజా దర్బార్' తో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్ వర్ధంతి(ఆగస్టు 6)ని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను,పోరాటాలను ఆయన స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధు సూదన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అనీ ఆయన పేర్కొన్నారు.పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టిసారించకుండా ప్రతి ఒక్కరికి కూడు,గూడు,నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య చేశాడని ఆయన అన్నారు.పలు ఉద్యమ సంస్థల ఏర్పాటుతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన వారిలో అగ్రగణ్యుడు గద్దర్ అని గుర్తు చేశారు.ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేశారని,పాటను తూటాగా మార్చిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని చెప్పారు.ఆయన చేసిన సాంస్కృతిక,సాహితీ సేవలకు గుర్తింపుగా జూన్ 14 న గద్దర్ పేరిట తెలంగాణ ఫిల్మ్ అవార్డులను సినీ కళాకారులకు,సినీ ప్రముఖులకు అందించడం జరిగిందని ఆయన వివరించారు.గద్దర్ జయంతి,వర్ధంతి ని అధికారికంగా నిర్వహించడంతో పాటు వారి ఆలోచనలు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అన్నారు.

# బాసర ట్రిపుల్ ఐటీ లో జయశంకర్ సార్ 91వ జయంతి వేడుకలు



ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 06(ప్రజా దర్బార్):తెలంగాణ రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసి, ప్రజల హక్కుల కోసం చివరి శ్వాస వరకు పోరాడిన మహానుభావుడు, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కె. జయశంకర్ 91వ జయంతి ఆర్జీయూకేటీ బాసరలో ఘనంగా నివాళులు అర్పించారు. విశ్వవిద్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ , ఓఎస్డీ ప్రొఫెసర్ మురళీధర్షన్ తో కలిసి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ మాట్లాడుతూ "ప్రొఫెసర్ జయశంకర్ కేవలం ఒక వ్యక్తి కాదు, తెలంగాణ ఆత్మ. ఆయన త్యాగం, ధైర్యం, పట్టుదల మనందరికీ మార్గదర్శకం. విద్యార్థులు ఆయన ఆశయాలను తెలుసుకొని జీవితంలో అమలు చేస్తే అది ఆయనకు నిజమైన నివాళి అవుతుంది" అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ విద్యార్థి దశ నుంచే తెలంగాణ ప్రత్యేకత కోసం పోరాడారు. నిజాం పాలనలోనే వందేమాతరం గీతం ఆలపిస్తూ ప్రజల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించారు. ఆయన జీవితం మొత్తం తెలంగాణ ఉద్యమాలతో ముడిపడి ఉంది "గో బ్యాక్ ఇడ్లీ-సాంబార్" వంటి సాంస్కృతిక ఉద్యమాల నుండి నాన్ ముల్కీ పోరాటాల దాకా, ప్రతి దశలో తెలంగాణ హక్కుల కోసం ఆయన గళమెత్తారు. విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైన ఆయన ప్రయాణం, ఉపాధ్యాయునిగా, ఆలోచనాపరుడిగా, పలు పరిపాలనా పదవుల్లోనూ కొనసాగరని తెలిపారు.ఆయన ప్రసంగాలు, రచనలు, ఆలోచనలు తెలంగాణ యువతలో చైతన్యాన్ని నింపాయి. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన నిరంతర కృషి ఈరోజు కోట్లాది తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిందని పేర్కొన్నారు.ఆయన స్ఫూర్తిదాయక జీవితం, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన చారిత్రాత్మక పాత్రను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్ , కల్చరల్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ రాములు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణకు బంగారు బాట

# వేసిన మహాత్ముడు జయశంకర్ సార్



నిజామాబాద్ ఆగస్టు 06: ప్రజా దర్బార్ ప్రతినిధి: జయశంకర్ సార్ తాను ముళ్లబాటలో నడుస్తూ తెలంగాణ సాధనకు బంగారు బాట వేసిన మహాత్ముడు ఆచార్య జయశంకర్ అని సారంగపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. బుధవారం నాడు పాఠశాలలో జరిగిన జయశంకర్ సార్ జయంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలను గణాంకాలతో సహా సామాన్య ప్రజలకు అర్థమయ్యేటట్టు వివరించి తెలంగాణకు పటిష్టమైన రాజకీయ నాయకత్వాన్ని తయారుచేసిన ఆచార్యుడు జయశంకర్ అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి తెలుగు ఉపాధ్యాయుడు ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ జయశంకర్ సార్ వాడవని ముచ్చటలోని పలు అంశాలను వివరించారు. జయశంకర్ సార్ నిబద్ధత అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గోపాల్, జావిద్, విద్యాసాగర్, డాక్టర్ గంగాధర్, కృష్ణంరాజు, రాధాకృష్ణ, స్వరూప, లలిత, అనిత, సుజాత, శ్రీలత జయశంకర్ సార్ జీవిత విశేషాలను విద్యార్థులకు సమగ్రంగా వివరించారు. విద్యార్థులు కూడా జయశంకర్ సార్ లోని ప్రత్యేకతను తమ మాటల్లో తెలిపారు. జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.

## అమృతనగర్ తండావాసులకి దుప్పట్లు, పండ్ల పంపిణీ చేసిన జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బాలానగర్ జింకల వాడకు చెందిన అమృత నగర్ తండా వాసులు నిరాశ్రయులై వారి కుటుంబాలతో సహా వచ్చి కేపీహెచ్బీ 4వ ఫేజ్ కమిటీ హాల్ లో తలదాచుకున్నారు వారికి జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ దుప్పట్లు , పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కూకట్పల్లి నియోజకవర్గంలో వర్షం వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయము లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే వారికి తగు పరిష్కారం చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్ ,115 డివిజన్ ప్రెసిడెంట్ సలాది శంకర్, అంజి, పోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్ , పులగం సుబ్బు, కృష్ణ , బాలు , జోతిబోస్ బిజెపి నాయకులు కుమార్ , హుస్సేన్, సులోచన తదితరులు పాల్గొన్నారు



## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆమోదానికై ధర్నా చౌక్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం



యాదాద్రి(బీబీనగర్) ఆగస్టు 06 (ప్రజాదర్బార్) బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల ఆమోదానికై చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాటలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ ధర్నా చౌక్ లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి బీబీనగర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గడ్డం బాల్రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, దండెం ప్రభాకర్, పంజాల వెంకటేష్ గౌడ్, పంజాల శ్రీనివాస్ గౌడ్, మన్నె బాలరాజ్, బసవయ్య గౌడ్, ఎండి మోయిన్, యువజన నాయకులు బద్దం వాసుదేవ రెడ్డి, సోమ శివకుమార్, కొలను నిఖిల్ రెడ్డి, ఉప్పలంచి శ్రీకాంత్, భాస్కర్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎన్ఎంకు నీతి ఆయోగ్ సంపూర్ణ అభియాన్ అవార్డు

పినపాక, ఆగస్టు 06, ప్రజాదర్బార్: పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పినపాక సబ్ సెంటర్ ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తున్న పార్వతికి జాతీయ నీతి అయోగ్ అవార్డు లభించింది. ఈ అవార్డు సర్టిఫికెట్ ను జిల్లా కలెక్టర్ చేతుల అందుకోవడం జరిగిందని ఏఎన్ఎం పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఎల్ దుర్గా భవాని, డాక్టర్ కే మదు, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఏఎన్ఎం పార్వతిని అభినందించారు. కేక్ కట్ చేయించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రతి ఒక్కరు కూడా నిబద్ధతగా పనిచేస్తూ ప్రజలకు ఉత్తమ సేవలు అందజేయవలసిందిగా డాక్టర్ దుర్గాభవాని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ.వో హనుమంతు, ఎంఎల్హెచ్పిఎస్, ఏఎన్ఎమ్స్, ఫార్మసిస్ట్, నర్సింగ్ ఆఫీసర్ లు, హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



## బండ్లగూడ జాగీర్ పి.అండ్.టి లో

# అడ్డగోలు నిర్మాణాలు

**- విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలు- ఏకంగా ఐదు నుంచి ఆరు, ఏడు,అంతస్థుల భవనాలు- ఈ నిర్మాణాలన్నిటికీ అనుమతులున్నాయా.?**







రాజేంద్రనగర్ ఆగస్టు 06(ప్రజాదర్బార్) గండిపేట్ మండలం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పి.అండ్.టి కాలనీలో,ఎవరి ఇష్టారాజ్యాంగ వాళ్ళు భారీ బావంతుల నిర్మాణాలు చెపడుతున్నారు. కొద్ది పాటి స్థలంలో ఏకంగా ఐదు,ఆరు, ఏడు, అంతస్థు ల భవనాలు ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఏదేచ్ఛగా నిర్మిస్తున్నారు.ఓ భవనం అయితే రైలు బోగిలను తలపిస్తుంది.ఇంత పేద్ద మొత్తంలో అక్రమ నిర్మాణాల జాతర కొనసాగుతుంటే జాగీర్ అధికారులు అటు వైపు ఎందుకు కన్నెత్తి చూడడం లేదంటున్నారు, అక్కడి నివాసితులు.ఈ నిర్మాణాలన్నిటికీ అనుమతులున్నాయా.? అన,వీటి పై చర్యలుండవా అని స్థానికులు అంటున్నారు. గతంలో మణికొండ మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేసిన రాకేష్, పేద్ద ఎత్తున అవినీతికి పాల్పడు తున్నారని ఉన్నతాధికారులకు స్థానికుల నుండి ఫిర్యాదులు అందడంతో, అధికారులు అక్కడి నుంచి వేరే చోటకు బదిలీ చేశారు.మళ్లీ ఏం జరిగిందో ఏమో కానీ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారిగా ఇక్కడికి బదిలీపై వచ్చారు. కార్పొరేషన్ పరిధిలో పెద్ద ఎత్తున అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అటువైపు ఆ అధికారి కన్నెత్తి కూడా చూడడం లేదని ప్రజలు అంటున్నారు. ఇక్కడ కూడా ఆ అవినీతి అధికారి అక్రమ నిర్మాణదారులతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయని కార్పొరేషన్ ప్రజలు అంటున్నారు.అక్రమ నిర్మాణాలను ఆది లోనే అడ్డుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారమే నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆధాయాన్ని పెంచి కార్పొరేషన్ అభివృద్ధికి బాటలు వేయాలని ప్రజలు కోరుతున్నారు. ఎదుర్కొన్న అధికారులకు మళ్లీ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు మళ్ళీ అదే స్థానం కల్పించడం సర్వత్ర విమర్శలు వెల్లి వెతుతున్నాయి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను ట్రాన్స్ఫర్ చేయడం ఎందుకు,మళ్ళీ అదే స్థానం కట్ట పెట్టడం ఎందుకని ప్రజలు మండిపడుతున్నారు.అవినీతి అధికారులపై ముఖ్యమంత్రి, మున్సి పల్ శాఖ మంత్రి,దృష్టి సారించి ఇలాంటి అవినీతి అధికారులకు ఉన్నతమైన పదవులు ఇవ్వకుండా కట్టుదిట్టమైన పటిష్ట చర్యలు తీసుకోవాలని ప్రజల నుంచి డిమాండ్ వినిపిస్తుంది.

# స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి..!

**- పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి- వోడితల సతీష్ కుమార్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే**

హుస్నాబాద్, ఆగస్టు 6 (ప్రజాదర్బార్)రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హుస్నాబాద్ లోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం లో ఈరోజు భీమదేవరపల్లి మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ గ్రామాలవారిగా కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధం కావాలని మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు.గత కేసీఆర్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ హయాం లో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, గ్రామాల్లో చర్చ పెట్టి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని సూచించారు. వార్డు మెంబర్ నుండి ఎంపీపీ,, జెడ్పీటీసీ వరకు బీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కార్యకర్త కష్టపడి పని చేయాలని, పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు.భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై అండగా ఉండాలని పిలుపునిచ్చారు.



# కాంతి హై స్కూల్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు



ఆర్మూర్ ఆగస్టు 06: ప్రజా దర్బార్ ప్రతినిధి,: ఆర్మూర్ పట్టణం లోని కాంతి హైస్కూల్ లో ప్రొఫెసర్ జయ శంకర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శశాంక్ చిన్నారి బాలబాలికలతో జయశంకర్ ఫోటో కి పూల మాలతో సత్కరించడం జరిగింది. కాంతి హైస్కూల్ ప్రిన్సిపాల్ గంగారెడ్డి మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణకి జరుగుతున్న అన్యాయాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకానికి తెలిసే విధంగా ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణ త్యాగాన్ని చేసిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంతి హై స్కూల్ కరస్పాండెంట్ అండ్ ప్రిన్సిపల్ గంగారెడ్డి,డైరెక్టర్ శశాంక్ విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ప్రత్యేక వైద్య శిబిరం - ఈనెల 10 వరకు మాత్రమే..

చేవెళ్ల, ఆగస్ట్ 06(ప్రజాదర్బార్): ఎముకలు, కీళ్ల వ్యాధులతో బాధపడుతున్న వారి కోసం చేవెళ్ల పట్టణంలోని పట్నం మహేందర్ రెడ్డి జనరల్ ఆసుపత్రిలో ఈనెల 10వ తేదీ వరకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి మెడికల్ సూపరింటెంట్ డా.రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరంలో నిపుణులైన ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొంటుండగా, రోగులకు ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైతే ఉచిత శస్త్రచికిత్సలు కూడా అందజేయనున్నట్టు తెలిపారు. గత 6 నెలల కాలంలో మోకాలు, తుంటి ఎముక మార్పిడి వంటి 45 శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించామన్నారు. ఎముకలు, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ వైద్యులు డా.సాయి విక్రాంత్,డా.వంశీ తదితరులు పాల్గొన్నారు.




# జేఎన్టీయూహెచ్ లో ప్రొఫెసర్ జయశంకర్ కు ఘన నివాళులు

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ రాష్ట్ర రూపకర్త, ప్రజల కోసం నిరంతరం ఆలోచించిన మహానుభావుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 91వ జయంతి వేడుకలు నేడు జేఎన్టీయూ యూనివర్సిటీ కాలేజ్ క్యాంపస్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా. జి.వి. నర్సింహా రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అన్ని విభాగాల ప్రొఫెసర్లు, ఉద్యోగులు, యూనివర్సిటీ ఉన్నతాధికారులు మరియు పక్క ప్రాంతాల సేవల ఉద్యోగులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పుష్పాంజలులు ?ర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ప్రిన్సిపాల్ డా. జి.వి. నర్సింహా రెడ్డి మాట్లాడుతూ, "ప్రొఫెసర్ జయశంకర్ సార్ కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా సేవలందిస్తూ, తెలంగాణ ప్రజల పట్ల జరిగే అన్యాయాలను గుర్తించి అవగాహన కలిగించడంలో కీలక పాత్ర వహించారు. రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన గొప్ప ఉద్యమకారుడు ఆయన" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. ఏ. రఘురామ్, %జ=జ% చైర్మన్ డా. పార్వతి, డా. బి. రవీందర్ రెడ్డి, డా. కె. శ్రీనివాస్ రెడ్డి, నాగ



శరద్, మాధవ్ రెడ్డితో సహా పలువురు ప్రొఫెసర్లు పాల్గొని, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి మేధోబలం అందించిన మహానేత, విద్యావేత్త ప్రొఫెసర్ కొంపల్లి జయశంకర్ అని ఆయన తెలంగాణ కోసం చేసిన అమూల్యమైన సేవలను కొనియాడారు. అనంతరం విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక. సమాజంలో సమానత్వం, విద్యా ప్రాధాన్యత కోసం జీవితాంతం పోరాడిన మహానేత. ఆయన ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టర్ డా. కె. విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వర రావు, విశ్వవిద్యాలయానికి చెందిన విభాగాధిపతులు, డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. అందరూ కలిసి ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పుష్పాంజలులు అర్పించి, ఆయన సేవలను స్మరించారు. ఈ సందర్భంగా జయశంకర్ గారి తెలంగాణ పట్ల అంకితభావం, విద్యా రంగంలో విశిష్ట సేవలు, ఉద్యమ భావనలపై స్పీకర్లు మాట్లాడారు. ఆయన కలలుగన్న అభివృద్ధి చెందుతున్న తెలంగాణను రూపకల్పన చేయడమే నిజమైన నివాళి అని వారు కొనియాడారు.

# జయశంకర్ సార్ ప్రతి ఆలోచన బిఆర్ఎస్అమలుచేస్తుంది

## - మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య-

## తెలంగాణ భవన్ లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు

ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాదర్బార్) : ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన తెలంగాణ జాతి పిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని, ఆయన ప్రతి ఆలోచనను బిఆర్ఎస్ పార్టీ అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బుధవారం జయశంకర్ సార్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, బానోతు చంద్రావతి, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ... తెలంగాణ కోసం అనునిత్యం పాటుపడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను సహకారం చేసుకునేందుకు.. బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నిత్యం తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటాలను కొనసాగిస్తుందని తెలిపారు. నాడు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రతి ఆలోచనను ఆచరణలో అమలు చేసేందుకు వారు కలలు కన్నా ప్రతి కలను సహకారం చేసేందుకు అనునిత్యం తపించిన కేసీఆర్ ఆలోచన దృక్పథాన్ని ప్రతి తెలంగాణ బిడ్డ గమనించారని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు తెలంగాణ కోసం ఎంతటి పోరాటమైనా పూనుకునే శక్తిని ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలే స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మాజీ జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఖమర్, ఖమ్మం నగర పార్టీ అధ్యక్షులు నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, ఉప్పల వెంకటరమణ, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, బిచ్చాల తీర్మారావు, దోకుపర్తి సుబ్బారావు, పగడాల నరేందర్, జిల్లా మహిళా



నాయకురాలు భారతి, కొల్లు పద్మ, నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, చిత్తారు సింహాద్రి, లింగనబోయిన సతీష్, రసూల్, సద్దాం షేక్, మాటేటి కిరణ్, షారుక్, జడల వెంకటేష్వర్లు, చీకటి రాంబాబు, వాసు, ఎండీ అసిఫ్ అహ్మద్, సయ్యద్ బురాన్, వంశీ, గోపి, పోలెపొంగు వెంకట్, ఆరెంపుల వీరభద్రం, నారమళ్ళ వెంకన్న, షకీన, మాధవి, శైలజ, ఉస్మాన్, రాజేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా కు ఝలక్ ఇచ్చిన తహసిల్దార్

## -అక్రమంగా మట్టి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు సీజ్

అశ్వారావుపేట ప్రజా దర్బార్ ఆగస్టు 6భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలో గత కొంతకాలంగా విచ్చలవిడిగా నడుస్తున్న మట్టి మాఫియా దందాకు బుధవారం అశ్వారావుపేట తాహాసిల్దార్ రామకృష్ణ ఊహించని షాక్ ఇచ్చారు. మున్సిపాలిటీ పరిధిలోని పేరాయగూడెం ప్రాంతంలో అనుమతులు లేకుండా మట్టి తోలుతున్నారని సమాచారం అందటంతో తన సిబ్బందితో అకస్మికంగా దాడులు నిర్వహించి ఐదు ట్రాక్టర్లను సీజ్ చేశారు. సీజ్ చేసిన ట్రాక్టర్లను స్థానిక తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఒక్కొక్క ట్రాక్టర్ కి ఐదు వేల రూపాయలు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇకపై మట్టి మాఫీ ఆగడాలు సాగవు అని దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు.



## డబ్బా పాలు వద్దు- తల్లిపాలేముద్దు



పినపాక, ఆగస్టు 06, ప్రజాదర్బార్: ప్రభుత్వం పేద మహిళల ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటుందని తల్లులు బిడ్డ పుట్టిన వెంటనే అపోహాలను వీడి తల్లిపాలు త్రాగించాలని అంగన్వాడీ సూపర్వైజర్ సత్యవతి కోరారు. బుధవారం పినపాక సెక్టార్ పరిధిలోని తోగూడెం, గోవిందాపురం, గోపాలరావుపేట -1, 2 అంగన్వాడీ కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తల్లిపాల వలన బిడ్డ ఆయుష్షును పెంచిన వారవుతారని, ముర్రుపాలు బిడ్డ రోగ నిరోధక శక్తిని పెంచుతుందన్నారు. డబ్బా పాలు వద్దు%ొొ% తల్లిపాలేముద్దని తెలియజేశారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. గర్భిణీలు ప్రసవ సమయంలో సిజేరియన్ల వైపు వెళ్లకుండా సాధారణ కానుపు చేయించుకుంటే మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో తోగ్గూడెం పల్లె దవాఖానా మెడికల్ ఆఫీసర్ వర్మ, హెచ్ఇవో హనుమంతు, ఏఎన్ఎం అరుణ, కృష్ణవేణి, అంగన్వాడీ టీచర్ లు అనంతలక్ష్మి, సుజాత, స్వరూప, శారద, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## నవాబుపేట పార్టీ కార్యలయంలో ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ జయంతి

నవాబుపేట (ప్రజా ధర్బార్ (ఆగస్టు 06) న్యూస్: నవాబుపేట మండలం లొ పార్టీ ఆఫీస్ లొ ప్రొపెసర్ జయశంకర్ స్వరాష్ట్ర సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయులు, తెలంగాణ స్ఫూర్తి ప్రదాత, ఆచార్య శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన నవాబుపేట మండల ముఖ్య సలహా దారులు మందుల విజయ్ కుమార్,మరియు ఈ యొక్క కార్యక్రమం లో కార్య నిర్వాహక అధ్యక్షులు గణపురం శాంత్ కుమార్,ప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి ఎస్.సి. సెల్ అధ్యక్షులు :– కావలి రాజు బి.సి. సెల్ అధ్యక్షులు:– శ్రీకాంత్ గౌడ్ మైనారిటీ విభాగం అధ్యక్షులు:– ఫిర్దోస్ ఖాన్, పార్టీ సీనియర్ నాయకులు ముకుంద రెడ్డి, %ంఎ% సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,సేవాదళ్ అధ్యక్షులు మాణిక్య రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులు: తలరి శేఖర్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి కేకుమార్, ప్రభాకర్, శేఖర్,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# కొందుర్గులో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ



కొందుర్గు ఆగస్టు 06(ప్రజాదర్బార్):–తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన తెలంగాణ ఉద్యమ చైతన్యదాత, తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 91వ జయంతిని కొందుర్గు మండల కేంద్రంతో పాటు జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో ఘనంగా నిర్వహించారు. కొందుర్గు మండల ఆర్టీసీ బస్టాండ్ అవరణలో జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎలుగంటి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ తొలి దశ ఉద్యమంలో నీళ్లు, నియామకాలు, విద్య, వ్యవసాయం రంగాల్లో తెలంగాణ ఎంత వెనుకబడి ఉందో జయశంకర్ సార్ స్పష్టంగా చూపించారు. ఉమ్మడి ఆంధ్రాలో తెలంగాణ రాష్ట్రం రావాలని ఆకాంక్షించి ఉద్యమానికి ఊపిరిగా నిలిచారు. మలి దశ ఉద్యమంలో కేసీఆర్ వెంబడి నిలిచి ఉద్యమ కార్యాచరణలు చేపట్టి తెలంగాణ సాధనలో ప్రధాన పాత్ర పోషించారు. జయశంకర్ సార్ యొక్క ఆలోచనలు, సిద్ధాంతాలు భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమారుడు ఎదిర రామకృష్ణ, మాజీ ఎంపీపీ తనయుడు పోతు రాజు గోపాల్, రెడ్డి నరసింహులు, బందు లాల్, రాజా రామేశ్వర్ రెడ్డి, గూడెం భీమయ్య, శ్రీకాంత్ గౌడ్, గుర్ల రామచంద్రయ్య, బేగర నరసింహులు, చిట్యాల రవి, శ్రీకాంత్ రెడ్డి, డి. యాదయ్య, ఎల్లందరీ యాదయ్య, లక్ష్మణ్ నాయక్, రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ హాఫీజ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమాన్ని ఊపిరిగా భావించి, రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు జయశంకర్ సార్. ఆయన స్వచ్ఛమైన తెలంగాణ ఆలోచనలే కేసీఆర్ కి శక్తినిచ్చాయి. నేటి తరానికి ఆయన ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను అందించాల్సిన బాధ్యత మనందిపైనా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ మార్కెట్ డైరెక్టర్ అబ్దుల్ జబ్బార్, మాజీ వైస్ చైర్మన్ పడకండి వెంకటేష్, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు, మాజీ అధ్యక్షులు కోనేరి నర్సింగ్ రావు, బంగారు రాంచంద్రయ్య, మాజీ ఎంపీటీసీలు రాములు, మానయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, సీనియర్ నాయకులు అక్రమ్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇష్మాయిల్, మోతిలాల్ నాయక్, జహంగీర్, శివరాజ్ సెట్, మోహనచారి, మల్లేశ్, అన్వర్, శ్రీను, చిన్న, సోషల్ మీడియా ఇంచార్జ్ సత్యం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు..?

### - కమిటీల పేరిట అధికార పార్టీ నాయకులు అవినీతికి పాల్పడుతున్నారు- ఇల్లు రాలేదని మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు- పరామర్శించిన బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి, పచ్చిమట్ల రవీందర్ గౌడ్

హుస్నాబాద్ ఆగస్టు 6 (ప్రజాదర్బార్) ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవినీతి రాజ్యమేలుతుందని అధికార పార్టీ నాయకులే కమిటీల పేరిట వసూళ్లకు పాల్పడుతున్నారని బిఎస్పి నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్ ఆరోపించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో పేరు రాలేదని మనస్తాంతంతో చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే యువకుడు మంగళవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో ఆయనను ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఆయనను బీఎస్పి నాయకులు పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం నేను ఇందిరమ్మ ఇండ్లకు అర్హుడని అయినప్పటికీ మొదటి జాబితా రెండో జాబితాలో నా పేరు రాలేదని డబ్బులు ఇచ్చి ఉంటే నాకు ఇండ్ల ఎంపికలో కమిటీ సభ్యులు పేరు చేర్చే వారిని వాపోయారు డబ్బులు ఇవ్వనందుకే నన్ను ఎంపిక చేయలేదని అందుకే మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డానని వారితో బాధితుడు తెలిపారు. ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణం మరియు నియోజకవర్గంలోని ఏడు మండలాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీలు సభ్యులు పేర్లు సూచించిన వారికే అర్హుల జాబితాలో ఇందిరమ్మ ఇల్లు రావడం జరుగుతుందని. ఎంతో కొంత ముడుపులు ఇవ్వకపోతే ఇందిరమ్మ ఇండ్లు అన్ని అర్హతలు ఉన్నా వచ్చే పరిస్థితి ఈ నియోజకవర్గంలో కనబడటం లేదని ఆయన అన్నారు అంటే దీనిని బట్టి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఏమి జరుగుతుందో స్థానిక ఎమ్మెల్యే మంత్రి పొన్నం ప్రభాకర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ పార్టీ పక్షాన కోరడం జరుగుతుందని తెలిపారు. బాధితులకు న్యాయం చేయకపోతే తీవ్ర ఆందోళనలకు సిద్ధమని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీపార్టీ ఇన్చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఎలగందుల శంకర్, హనుమంత్, పార్టీ అధ్యక్షులు వేల్పుల రాజు తదితరులు పాల్గొన్నారు.



# కళాశాల నూతన వసతి గృహాలు నిర్మించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్

చేవెళ్ల,ఆగస్టు 06(ప్రజాదర్బార్): విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలంటే, వసతి గృహాల వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరి యని ఎస్ ఎఫ్ ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి ఎర్రవల్లి శ్రీనివాస్, బేగరి అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో ఈ మేరకు ఎస్.ఎఫ్.ఐ నాయకులు స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి,ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ప్రయాణానికి ఎక్కువ సమయం కేటాయించాల్సి రావడంతో వారి చదువుపై ప్రభావం పడుతోందని వారు పేర్కొన్నారు.విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలంటే, వసతి గృహాల వంటి మౌలిక సదుపాయాలు తప్పనిసరి. తక్షణమే చర్యలు తీసుకోకపోతే మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ నాయకులు హెచ్చరించారు.




## తెలంగాణ స్ఫూర్తిదాత జయశంకర్ సార్



అల్వాల్, ఆగస్టు 6 (ప్రజాదర్బార్): తెలంగాణ స్ఫూర్తిదాత, తెలంగాణ భావజాల వ్యాప్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కొత్తపల్లి జయశంకర్ సార్ అని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతి సందర్భంగా అల్వాల్ పట్టణంలోని జేఏసీ వేదిక వద్ద గల జయశంకర్ సార్ విగ్రహానికి బిఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి ఆమె పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తోట నరేందర్ రెడ్డి (లడ్డు), రాపర్తి చంద్రశేఖర్, శోభన్ బాబు, సతీష్, దోలి సుధీర్, సాజిద్, అనిల్, రాజు, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి...

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,ఆగస్టు06 (ప్రజాదర్బార్): తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జీవితం అందరికి ఆచరణీయమని,ఎంతో స్ఫూర్తి దాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయశంకర్ 91 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా కలెక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు.ప్రతి ఉద్యోగి, పౌరుడు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని పని చేస్తే, అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళి అవుతుందని అన్నారు. కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఝాన్సీరాణీ, ఏఓ రాంమోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# బీసీ ముసుగులో కాంగ్రెస్ మతపరమైన ఆటలు..!

### - జంతర్ మంతర్‌కు బీసీలు కరువై, పేమెంట్ ప్రదర్శకులు- 42శాతం రిజర్వేషన్ అంతా నాటకం- ముస్లింల రిజర్వేషన్‌కి బీసీ ముసుగు - మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాదర్బార్) : తెలంగాణ రాష్ట్రంలో బీసీ హక్కుల పేరిట మత రాజకీయాలకు దారితీసే కుట్రను కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తోందని, బీసీల హక్కులను ముసుగుగా ఉపయోగిస్తూ ముస్లింలకు రిజర్వేషన్ కల్పించాలనే అజెండాతో ముందుకు సాగుతుండటం బాధాకరమని, మతపరమైన రిజర్వేషన్లకు బిజెపి వ్యతిరేకమని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఖమ్మం బీజేపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ పార్టీ ధర్నా ప్రయోజనాల వెనుక దాగిన అసలైన లక్ష్యాన్ని బహిర్గతం చేశారు. "ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా ఎట్టి పరిస్థితుల్లోనూ బీసీల హక్కుల కోసం కాదు. అది పూర్తిగా ముస్లింలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నమేనన్నారు బీసీ రిజర్వేషన్ బిల్లుతో మతపరమైన వర్గాలకు లాభం చేకూర్చాలన్నదే వారి దుశ్చింతన," అని మండిపడ్డారు. నిజమైన బీసీ హక్కుల కోసం పోరాటం చేయాల్సిన సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలను వేదికగా పెట్టుకొని ముస్లింలకు ప్రాధాన్యతనిచ్చే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. "బీసీలకు ఐదు శాతం, ముస్లింలకు పక్కాగా ఇరవై శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న కాంగ్రెస్ విధానం రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు. మతపరమైన రిజర్వేషన్ అనేది రాజ్యాంగం స్పష్టంగా నిషేధించింది," అని స్పష్టం చేశారు. జంతర్‌మంతర్ వద్ద జరిగిన ధర్నాకు బీసీల మద్దతు కరువై, పేమెంట్ ఆర్టిస్టులను తీసుకెళ్లి బంధువుల మధ్య తలెత్తే దయనీయ దృశ్యాలను కనిపించేలా చేశారు. "ఇది బీసీలకు సంఘటన కాకుండా బీజేపీపై కుట్రగా అభివర్ణించాల్సిన స్థితి అన్నారు. కాంగ్రెస్ నేతలు సమాజాన్ని మోసం చేస్తున్నారు," అని విమర్శించారు. బీసీల హక్కులపై పెద్ద గొంతుగా మాట్లాడే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క బీసీ నేతను కూడా ముఖ్యమంత్రిగా చేసిందా..? అని ప్రశ్నించారు. "బీసీ లు వాడుకునే వస్తువులుగా మారిపోయారన్నారు. పదవులు బీసీలకు ఇవ్వడం కన్నా తమ నేతల కులరాజకీయాలకు మాత్రమే ఉపయోగపడుతున్నాయి," అని మండిపడ్డారు. "బీసీ డిక్లరేషన్ కేవలం మాటల మాయ. బడ్జెట్‌లో దానికి ప్రతిఫలించేదేమీ లేదు. రూ. 20 వేల కోట్ల సబ్ ప్లాన్ హామీ గాలికి వదిలేశారు. ఇది బీసీలను మోసం చేసే అత్యంత ఘోరమైన రాజకీయ వ్యూహం," అని పేర్కొన్నారు. బీజేపీ పాలనలో బీసీల అభ్యున్నతి కోసం అనేక ప్రయోజనాత్మక పథకాలు అమలవుతున్నాయని, ప్రధానమంత్రి ముద్రా యోజన, వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్, బీసీ కార్పొరేషన్ ద్వారా ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలవడం వంటి విషయాలను ఉదహరించారు. "మేం హామీ ఇచ్చిన వాటిని నెరవేర్చే బాటలో ఉంటాం. కాంగ్రెస్‌లా మాటలు చెబుతూ మోసం చేయం," అని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని వ్యాఖ్యానించిన ఆయన, "ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని భయపడి బీసీ రిజర్వేషన్ బిల్లు లేవనెత్తారు కానీ దాన్ని సీరియస్‌గా తీసుకోనవసరం లేదు. ప్రజలు మోసాల్ని గుర్తించగలరు, అన్నారు. ఈ సమావేశంలో నాయకులు ఈ వి రమేష్, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, ఆళ్లిక అంజయ్య, అర్బన్ మండల అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు, పమ్మి అనిత, తడుపునూరి రవీందర్, రుద్రగాని మాధవ్, జ్యోతుల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల పిఆర్టియు నూతన భవన శంకుస్థాపన





నేరేడుచర్ల ప్రజా దర్బార్ న్యూస్: పి ఆర్ టి యు నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన ఈరోజు నూతన కార్యాలయం మరియు నూతన కంప్యూటర్ ప్రింటర్ ఆఫీస్ ఫర్నిచర్ ను నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు నేరేడుచర్ల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బట్టు మధు ఆవిష్కరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి, బట్టు మధు, పిఆర్టియు సీనియర్ నాయకులు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల మండలంలో పిఆర్టియు సంఘం ఉపాధ్యాయుల ఉత్తమ సర్వీస్ కొరకు నూతన కంప్యూటర్ ప్రింటర్లను ఆఫీసులో అందుబాటులో ఉంచి కంప్యూటర్లో నిష్ణాతులైన బి. సత్యనారాయణ రెడ్డి, పి. శ్రీధర్ టీచర్ గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో

ఈ ఫైలింగ్ మరియు ఐటి మరియు మెడికల్ బిల్లులు జిపిఎఫ్ పార్ట్ బిల్లులు అనేకంగా ఉపాధ్యాయులకు సంబంధించిన సర్వీస్ లో పిఆర్టియు సంఘం మేడ్చల్ మండలంలో అగ్రభాగాన ఉన్నదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, కందిమల్ల సైదులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ దీప్లా నాయక్, రాష్ట్ర కార్యదర్శి దాసరి శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు చందమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్, జిల్లా కార్యదర్శి రావు సత్యనారాయణ, పోలిశెట్టి శ్రీధర్, మండల అసోసియేట్ అధ్యక్షులు మూలగుండ్ల వెంకటరెడ్డి, మండల కార్యదర్శి ధరావత్ నాగయ్య, పి ఆర్ టి యు సీనియర్ నాయకులు పొన్నం రవి, రావిరాల శ్రీనివాస్, జయప్రకాశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# తుని..రాజమండ్రి.. రాయనపాడు సెక్షన్ లో తనిఖీ నిర్వహించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాత్సవ

## బుధవారం విజయవాడ డివిజన్ లోని తుని-రాజమండ్రి-రాయన పాడు సెక్షన్ లో తనిఖీ నిర్వహించిన జనరల్ మేనేజర్ జిఎం తోపాటు తనిఖీలో పాల్గొన్న విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సోనాకియా, ప్రధాన కార్యాలయం, డివిజన్ కు చెందిన అధికారులు

(ప్రజాదర్బార్/హైదరాబాద్)దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ బుధవారం (06.08.2025) నాడు విజయవాడ డివిజన్ లోని తుని-రాజమండ్రి-రాయన పాడు సెక్షన్ లో రియల్ విండో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే ట్రాక్ ల నిర్వహణ, ఆ సెక్షన్ లోని వంతెనలు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రత అంశాలను సమీక్షించారు. రాజమండ్రి, గోదావరి రైల్వే స్టేషన్లను తనిఖీ చేశారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ఏర్పాట్లను ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమం యొక్క స్థాయి, ప్రాముఖ్యతను పరిగణలోకి తీసుకుని ఖచ్చితమైన ప్రణాళిక తయారు చేసుకుని సజావుగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.

ఆ తర్వాత జనరల్ మేనేజర్ అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా తుని, నిడదవోలు, ఏలూరు, రాయనపాడు రైల్వే స్టేషన్ లలో పురోగతిలో ఉన్న






స్టేషన్ పునరాభివృద్ధి పనులను జనరల్ మేనేజర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి స్టేషన్ లోని పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ ప్రదేశాలలో అమలు చేస్తున్న భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. కొనసాగుతున్న పండ్ల పురోగతిని ప్రశంసించారు. నిర్మాణ పనులను నిర్ధారించిన గడువు నాటికి పూర్తి చేయడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కొవ్వూరు రైల్వే స్టేషన్ ను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో ప్రయాణికుల సౌకర్యాలు, వసతులు, స్టేషన్ యొక్క సర్కులేటింగ్ ప్రాంతాన్ని ఆయన సమీక్షించారు. తనిఖీ సమయంలో, ఆయన మీడియా సిబ్బందితో సంభాషించి వివిధ ప్రాజెక్టుల పురోగతిని వివరించారు. వివిధ ప్రతినిధులు జనరల్ మేనేజర్ ను కలిసి ఈ ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి తమ విజ్ఞాపనలను సమర్పించారు. ఈ తనిఖీలలో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ తో పాటు విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ మోహిత్ సునాకియా, ప్రధాన కార్యాలయం అలాగే డివిజన్ కు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ పల్లకి సేవ మహోత్సవం


నారాయణపేట జిల్లా ప్రతినిధి,ఆగస్ట్ 6,ప్రజా దర్బార్:నారాయణపేట పట్టణంలోని సుభాష్ రోడ్డు లో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరగబోయే శ్రీ భక్త మార్కండేయ పల్లకి సేవ మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. పద్మశాలి కుల బాంధవులు మరియు పట్టణ ప్రజలు పల్లవి సేవ మహోత్సవంలో పాల్గొనాలని కోరారు. ప్రతి సంవత్సరం జరిగే విధంగానే ఈ ఏడాది కూడా స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తేదీ 8 శుక్రవారం రాత్రి గం.9.30 నిమిషాలకు భజన కార్యక్రమం మొదలుపెట్టి అదే రోజు రాత్రి జాగరణ కార్యక్రమం జరుగుతుందన్నారు. 9వ తేదీ శనివారం ఉ. 9.గంటలకు హోమం,యజ్ఞోపదారిని సాయంత్రం 4 గంటలకు స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు దేవాలయం నుండి చౌక్ బజార్ మీదుగా శ్రీ అనంత శేయన దేవాలయం వరకు అక్కడినుండి గూండా మార్కండేయ దేవాలయం చేరుకొని మహా మంగళహారతితో కార్యక్రమం ముగిస్తుందన్నారు. కావున భక్తులు, హిందూ బాంధవులు, కుల బంధువులు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమం దృశ్య విజయం వంతం అగుటకు ప్రతి సభ్యుడు తమ వార్షిక చెందాను సహాయ సహకారాలకు అందించాలని సూచించారు.



# వరలక్ష్మీ వ్రత వేడుకలకు ముస్తాబైన శ్రీ మహాశక్తి ఆలయం

## నేటి నుంచే ఫల పంచామృత అభిషేకాలు, మంగళద్రవ్యాభిషేకాలు ప్రారంభం

## శుక్రవారం ఉదయం దేవాలయంలో మహాహారతి, ప్రత్యేక పూజలు, సాయంత్రం వరలక్ష్మి వ్రతం





ప్రజాదర్బార్,కరీంనగర్:కరీంనగర్ పట్టణం చైతన్యపురిలోని ముగ్గురు అమ్మవార్లు శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి ల మహిమాన్విత దివ్య క్షేత్రం శ్రీ మహాశక్తి దేవాలయం వరలక్ష్మి వ్రత వేడుకలకు ముస్తాబైంది. శ్రీశ్రీశ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి ఆశీస్సులతో ఈనెల 7, 8 తేదీల్లో గురువారం, శుక్రవారం రోజున శ్రీ మహాశక్తి దేవాలయంలో ప్రత్యేక ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభి షేకం పూజలు, వరలక్ష్మి వ్రతం ను నిర్వహిస్తున్నారు. 7వ తేదీ గురువారం రోజున సాయంత్రం 7 గంటలకు శ్రీ గణపతి, శ్రీ మహాదుర్గా, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్లకు ఫల పంచామృతాభిషేకం, మంగళద్రవ్యాభిషేకం జరుగుతుందని అలాగే 8వ తేదీ శ్రావణ శుక్రవారం - వరలక్ష్మి వ్రతం సందర్భంగా ఉదయం 7.30 గంటలకు అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ, అనంతరం దూప దీపా నైవేద్యం, మహాహారతి, సాయంత్రం 6.30 గంటలకు వరలక్ష్మి వ్రతము, సామూహిక కుంకుమార్చన అనంతరం తీర్థ ప్రసాద వినియోగం చేపట్టనున్నారు. ఆలయాన్ని మొత్తం పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించనున్నారు. శ్రీ మహాశక్తి దేవాలయంలో వరలక్ష్మి వ్రతానికి ఎంతో విశిష్టత ఉంది. ముఖ్యంగా ఇక్కడి దేవాలయంలో కొలువైన శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు అదృష్ట దేవతగా భావిస్తుంటారు. ఆలయంలో వరలక్ష్మి వ్రతం చేపట్టిన మహిళలకు లక్ష్మీదేవి అనుగ్రహం, సకల సంపదలు, కుటుంబాల శ్రేయస్సు లభిస్తుందని ప్రగాఢంగా విశ్వసిస్తుంటారు. వరలక్ష్మి వ్రతం సందర్భంగా దేవాలయానికి తరలివచ్చే అశేష భక్తులను దృష్టిలో ఉంచుకొని ఆలయ నిర్వహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఎండతీవ్రత ఉన్నందున త్రాగునీరు, పెండల్స్, కూలర్స్ కూడా ఏర్పాటు చేయనున్నారు. 7, 8 తేదీల్లో శ్రీ మహాశక్తి దేవాలయంలో జరిగే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, వరలక్ష్మీ వ్రత వేడుకలకు సమస్త భక్తులు తరలివచ్చి అమ్మవార్ల అనుగ్రహం పొందగలరని ఆలయ నిర్వాహకులు కోరారు.